TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 262 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.18.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతుల పై ప్రభుత్వం కీలక నిర్ణయం..



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని కీలక బ్యారేజీల పునరుద్ధరణపై తెలంగాణ ప్రభుత్వం వేగం పెంచింది. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మరమ్మతులు, శాశ్వత పరిష్కార మార్గాలను అన్వేషించేందుకు భారీ కసరత్తును ప్రారంభించింది. ఇందులో భాగంగా పనుల సమన్వయం, పర్యవేక్షణ కోసం ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి స్టీరింగ్ కమిటీని ఏర్పాటు చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నీటిపారుదల, టన్నెలింగ్ నిపుణుడు, రిటైర్డ్ ఆర్మీ అధికారి కల్నల్ పరీక్షిత్ మెహ్రా కన్వీనర్‌గా ఈ కమిటీని ఏర్పాటు చేశారు. మూడు బ్యారేజీల పునరుద్ధరణ పనులను సమన్వయం చేయడం, నిర్ణీత కాలవ్యవధిలో ప్రాజెక్టును తిరిగి వినియోగంలోకి తీసుకురావడం ఈ కమిటీ పని. వారానికి రెండుసార్లు సమావేశమై పురోగతిని ఈ కమిటీ సమీక్షిస్తుంది. ప్రతిరోజూ జరిగే పనులపై రోజువారీ పురోగతి నివేదికలను సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది.

మే 30వ తేదీ లోపు కసరత్తు పూర్తి..

వర్షాకాలం ప్రారంభం కాకముందే కీలకమైన పరీక్షలు పూర్తి చేయాలని ప్రభుత్వం డెడ్‌లైన్ విధించింది.

బ్యారేజీల పునాదుల పటిష్టతను తెలుసుకోవడానికి మే 30వ తేదీ లోపు జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు పూర్తి చేయాలని ఆదేశించారు. సెంట్రల్ వాటర్ కమిషన్ , నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచనలు, అనుమతుల మేరకు మాత్రమే ఈ మరమ్మతు పనులు సాగనున్నాయి. ముందుగా అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను పూర్తిస్థాయిలో సిద్ధం చేసి, మేడిగడ్డను పాక్షికంగానైనా వినియోగంలోకి తీసుకురావాలన్నది ప్రభుత్వ లక్ష్యం.

## మాజీ రాష్ట్రపతి డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి సీఎం నివాళి



హైదరాబాద్: అమృత్ తెలంగాణ: భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ గారి వర్ధంతి సందర్భంగా సీఎం ఎ. రేవంత్ రెడ్డి ఢిల్లీలోని అధికారిక నివాసంలో ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. రాధాకృష్ణన్ దేశానికి చేసిన సేవలను, ఆయన దేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతిగా, గొప్ప తత్వవేత్త, విద్యావేత్తగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పిఎస్) ప్రధాన ద్వారం వద్ద వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు భారీ నిరసన చేపట్టారు. 141% ఫీజు పెంపును నిరసిస్తూ రోడ్డుపై బైటాయించారు. ఏడాది పాటు చర్చల పేరుతో కాలాయాపన చేశారని, కానీ ఎలాంటి పురోగతి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. రామంతపూర్‌లో జరుగుతున్న నిరసనలకు హెచ్‌పిఎస్ బేగంపేట్ శాఖకు చెందిన తల్లిదండ్రుల ప్రతినిధులు కూడా సంఘీభావం తెలిపారు. ఈ రెండు శాఖలు కలిసి "ఫీజుల సమ్మె"ను సంయుక్తంగా ప్రకటించాయి. ఫీజులలో 0% పెరుగుదల ఉండదని పాఠశాల యాజమాన్యం లిఖితపూర్వక హామీ ఇచ్చే వరకు మొదటి టర్మ్ ఫీజు చెల్లింపులన్నింటినీ నిలిపివేయాలని తల్లిదండ్రులు సమిష్టిగా తీర్మానించారు. అదే విధంగా చట్టబద్ధంగా ఎన్నుకోవలసిన తల్లిదండ్రుల- ఉపాధ్యాయుల సంఘాన్ని (PTA) తక్షణమే ఏర్పాటు చేయాలని, తక్షణమే ప్రిన్సిపాల్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. తల్లిదండ్రుల కోర్ కమిటీ విడుదల చేసిన గణాంకాల ప్రకారం, గత నాలుగేళ్లలో ఫీజులు ఏకంగా 141% పెరిగాయి. 2021లో ఒక్కో విద్యార్థి ఫీజు సుమారుగా 83,630 ఉండగా, 2025 నాటికి అది 2,01,628 మార్కును దాటింది. పాఠశాల భవిష్యత్ నిర్వహణ ఖర్చులను భరించడానికి ఇప్పటికే వసూలు చేసిన భారీ ఫీజుల పెంపు సరిపోతుందని, రాబోయే ఐదేళ్లపాటు ఫీజులను ప్రస్తుత స్థాయిలోనే కొనసాగించాలని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.

## వీగిపోయిన మహిళ రిజర్వేషన్ బిల్లు





హైదరాబాద్: అమృత్ తెలంగాణ:మోడీ ప్రభుత్వానికి పార్లమెంట్‌లో భంగపాటు ఎదురైంది. లోక్‌సభలో పెట్టిన 131 రాజ్యాంగ సవరణ బిల్లు (చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్) వీగిపోయింది. మొత్తం 489మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా.. అనుకూలంగా 278 మంది, ప్రతికూలంగా 211 మంది ఓటేశారు. 2లు3 మెజార్టీ(326)లేకపోవడంతో సదురు బిల్లు వీగిపోయింది. మహిళ బిల్లుతో పాటు డీలిమిటేషన్ లోక్ సభలో మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. అయితే మహిళ రిజర్వేషన్ బిల్లుకు తామంత మద్దతు ఇస్తామని ప్రతిపక్షాలు ముక్తకంఠం చెప్పాయి. కానీ ఆ బిల్లుతో కలిపి డీలిమిటేషన్ పెట్టడం సరికాదని, డీలిమిటేషన్ పై సమగ్ర చర్చ జరగాలని, జనాభా లెక్కలు నిర్వహించక పార్లమెంట్ పునర్ నియోజకవర్గాల బిల్లును ప్రవేశపెట్టాలని విపక్షాలు కోరాయి. తాజాగా అధికార, ప్రతిపక్షాల సుదీర్ఘ చర్చల అనంతరం సదురు బిల్లులపై ఓటింగ్ నిర్వహించగా మెజార్టీ లేక వీగిపోయింది.

## బిల్లు వెనుక అసలు ఉద్దేశం వేరు: రాహుల్ గాంధీ



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: పార్లమెంట్‌లో నారిశక్తి వందన్ అధినియం(చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్) బిల్లుపై చర్చ సందర్భంగా ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. నారిశక్తి వందన్ అధినియం పేరుతో కేంద్రం తీసుకవచ్చిన బిల్లు వాస్తవానికి మహిళల రిజర్వేషన్‌కు సంబంధించిన బిల్లు కానేకాదని లోక్‌సభ ప్రతిపక్ష నేత అన్నారు. మహిళా బిల్లు చర్చపై ఆయన ఈ రోజు( శుక్రవారం) పార్లమెంటులో మాట్లాడారు. 2023 లోనే మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందిందని ఇది మహిళలను అడ్డుగా పెట్టి తీసుకొచ్చిన షేమ్ ఫుల్ యాక్ట్ అన్నారు. ఈ బిల్లు వెనుక ఉన్న అసలు ఉద్దేశం కులగణన లెక్కలు లేకుండా నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్నదే అన్నారు. ఓబీసీలకు 15 ఏళ్ల పాటు రిజర్వేషన్లు లేకుండా చేసే కుట్ర ఇదన్నారు. బీజేపీ సభ్యులు రాజ్యాంగం కంటే మనువాదానికి ప్రాధాన్యత ఇస్తున్నారు. ఉన్నతస్థాయి అధికారుల్లో , న్యాయవ్యవస్థలో ఓబీసీలు గిరిజనులు లేరని, ప్రేవేటు రంగంలో కూడా రంగంలో కూడా ఓబీసీ ఎస్సీ ఎస్టీల ప్రాధాన్యత లేదన్నారు. హిందుత్వం పేరుతో బీజేపీ పార్టీ బీసీ, ఎస్సీ,ఎస్టీలకు చేసిందేమీ లేదన్నారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత




హైదరాబాద్: అమృత్ తెలంగాణ: హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాకు కస్టమ్స్ అధికారులు చెక్ పెట్టారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలి నుంచి సుమారు 3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని ఈరోజు ఉదయం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఇవాళ ఉదయం థాయ్ ఎయిర్‌వేస్ విమానంలో బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ వచ్చిన మహిళ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో కస్టమ్స్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె లగేజీని క్షుణ్ణంగా తనిఖీ చేయగా, అందులో దాచి ఉంచిన డ్రగ్స్ బయటపడ్డాయి. స్వాధీనం చేసుకున్నది సాధారణ గంజాయి కాదని, అధిక మత్తునిచ్చే హైడ్రోపోనిక్ గంజాయి అని అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీనికి భారీ ధర ఉంటుందని చెప్పారు. పట్టుబడిన మహిళను అరెస్ట్ చేసి, రహస్య ప్రాంతంలో విచారిస్తున్నారు. ఆమె కేవలం కొరియరా? లేక అంతర్జాతీయ డ్రగ్స్ ముఠాతో సంబంధాలున్నాయా? అనే కోణంలో ఆరా తీస్తున్నారు.

## ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : అరుణోదయ విమలక్క

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ఏపీ, తెలంగాణ రాష్ట్రాల చైర్మెన్ విమలక్క, ఏఐఎఫ్‌టీయూ అఖిలభారత కార్మిక సంఘాల సమాఖ్య అధ్యక్షులు మల్లేశ్ డిమాండ్ చేశారు. గురువారం హైదరాబాద్ లోని మింట్ కౌంపౌండ్‌లో తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్ ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె కు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా విమలక్క మాట్లాడుతూ ప్రభుత్వం, యజమాన్యం స్పందించి విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్‌సీబీ సర్వీస్ రూల్స్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జీవో 11 ప్రకారం కనీస వేతనం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. 2026 పీఆర్‌సీ కమిటీని వేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరారు. కార్యక్రమలో అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు మల్సూర్, పోతుల రమేష్ జేఏసీ చైర్మెన్ సుంకు సతీష్ టీజీ ఎస్పీడీసీఎల్ చైర్మెన్ వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

# తేజస్వి వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదిలాబాద్ లో దిష్టిబొమ్మ దగ్ధం


మీడియా సమావేశంలో మాట్లాడుతున్న డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు


నిరసన తెలియజేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ తెలంగాణ ఏర్పాటును దేశ విభజనతో పోల్చిన బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలను ఖండిస్తూ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నరేష్ జాదవ్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో తేజస్వి సూర్య దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు సాజిద్ ఖాన్, మాజీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి సంజీవ్ రెడ్డి, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి డిసిసి కార్యవర్గ సభ్యులు, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా చట్టాలకు లోబడి పార్లమెంట్ ప్రక్రియ ద్వారా ఒక రాష్ట్రం ఏర్పడటాన్ని దేశ విభజనతో ముడిపెట్టి శత్రుదేశమైన పాకిస్థాన్ తో పోల్చడం క్షమించరాని నేరమని, ఇది దేశద్రోహానికి సమానమని అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన దీర్ఘకాల పోరాటం, వేలాది అమరుల త్యాగాలను అవమానించేలా బీజేపీ ఎంపీ తేజస్వి వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి బాధ్యతారాహిత్య వ్యాఖ్యలు చేసిన ఎంపీపై వెంటనే చర్యలు తీసుకుని పార్లమెంట్ నుండి సస్పెండ్ చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా, తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సర్వేల పేర్లతో బీసీలను అవమాన పరుస్తున్నారు మాజీ మంత్రి జోగు రామన్న ఫైర్



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జోగు రామన్న

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పునర్విభజన, సమగ్ర కుటుంబ సర్వే పేరుతో బీసీలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని మాజీమంత్రి బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జోగురామన్న ధ్వజమెత్తారు. పట్టణంలోని బి ఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొని ప్రభుత్వాల విధానాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి ఉపకులాల సర్వేలో బీసీలను తక్కువ చేసి చూపిస్తూ బీసీలను అవమానపరుస్తున్నారని అన్నారు. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు సర్వేల పేరుతో బీసీలను అవమానపరుస్తున్నారని ఆరోపించారు. బీసీ సమగ్ర గణనపై కాంగ్రెస్ మంత్రులు సైతం అసంతృప్తిగా ఉన్నారని పేర్కొన్నారు. బీసీలపై ముఖ్యమంత్రికి చిత్తశుద్ధి ఉంటే మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎన్నుకుని సర్వే జరపాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరిని ప్రజల ముందుంచుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాద సమయంలో చురుకైన స్పందన అవసరం

## ప్రజలకు గోల్డెన్ అవర్ పై పోలీసుల అవగాహన

## ప్రమాదం తర్వాత తొలి గంటే కీలకం : జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల







అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ "అరైవ్ అలైవ్" కార్యక్రమం 5వ రోజు రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రజలకు గోల్డెన్ అవర్ ప్రాముఖ్యత, ప్రమాదం జరిగిన వెంటనే తీసుకోవాల్సిన చర్యలు, రోడ్డు భద్రతా నియమాలు,పాటించాల్సిన Doµs & Donµts గురించి వివరంగా అవగాహన కల్పించబడింది. ప్రమాదం జరిగిన తర్వాత తొలి గంటను గోల్డెన్ అవర్గా పరిగణిస్తారని, ఈ సమయంలో సరైన చికిత్స అందితే ప్రాణాలను కాపాడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలియజేశారు. అదనంగా, గాయపడిన వారికి అందించాల్సిన ప్రథమ చికిత్స (First Aid), హృదయ స్పందన ఆగిన సందర్భంలో ప్రాణాలను నిలబెట్టే CPR (Cardio Pulmonary Resuscitation) విధానంపై ప్రాక్టికల్ డెమో నిర్వహించారు. అలాగే ప్రమాద బాధితులను ఆసుపత్రికి తరలించే సమయంలో పాటించాల్సిన జాగ్రత్తలపై వివరించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్ ధరించడం తప్పనిసరి అని, వాహనం నడిపేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలి అని, మద్యం సేవించి వాహనం నడపడం (Drunk and Drive) తీవ్ర ప్రమాదకరమని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రజలు రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించి, అత్యవసర పరిస్థితుల్లో చురుకుగా స్పందించి ప్రాణ రక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు.

# అదిలాబాదుకు వాయుసేన సర్వే


అధికారులకు సర్వే గురించి తెలియజేస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్ పక్కన బోరంచు శ్రీకాంత్ రెడ్డి దృశ్యం

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ జిల్లాకు మంజూరైన నూతన విమానాశ్రయానికి వాయుసేన సర్వే టీమ్ అధికారులు సందర్శించడం జరిగింది. కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, డిసిసి అధ్యక్షులు నరేష్ జాదవ్, మాజీ డిసిసి సాజిద్ ఖాన్, మాజీ టీపిసిసి ప్రధాన కార్యదర్శి గండ్రత్ సుజాత తో కలిసి పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి . కార్యక్రమంలో డిసిసి కార్యవర్గ సభ్యులు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళ ప్రాతినిధ్యం లేని మహిళా బిల్లు మాకొద్దు : తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకేట పోశెట్టి


తెలంగాణ బీసీ హక్కుల నేత సుంకెటపో శెట్టి

నిర్మల్ జిల్లా బైంసా ఏప్రిల్ 17 అమృత్ తెలంగాణ చట్ట సభలో మహిళా లకు రిజర్వేషన్లు బీసీ సంఘాలు గా స్వాగతిస్తాం, కానీ బీసీ మహిళల ప్రాతినిధ్యం లేని బిల్లు మకద్దు అని, తెలంగాణ బీసీ హక్కుల పరిరక్షణ సమితి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కన్వీనర్ సుంకేట పో శెట్టి ఇరోజు పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఇ సందర్భంగా సుంకేట పో శెట్టి మాట్లాడుతూ, మహిళలకు 33శాతం రిజర్వేషన్ల కేంద్ర ప్రభుత్వం అమలు జరిపే ఆలోచన మంచిదే ఐన అందులో బీసీ మహిళ ల ఉప కోట ఉండాలనీ, లేకుంటే ఇ బిల్లు మాకదు అని ఆయన అన్నారు, కేంద్ర ప్రభుత్వనికి మహిళల మీద నీతి నిజాయితీ చిత్త శుద్ధి ఉంటె, జన గణనలో బీసీ కుల గణన చేసిన తర్వాత నే ఇ మహిళా బిల్లును అమలు చేయాలని, లేకుంటే బీసీ మహిళలకు అన్యాయం జరుగుతుందని, ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, దేశ జనాభాలోనే 60. శాతానికి పైగా ఉన్న బీసీ లపై కేంద్ర ప్రభుత్వం ఎందుకు చిన్న చూపు చూపిస్తుంది అని ఆయన అన్నారు. ఇంత వరకు చట్ట సభలలో బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వటానికి ఎందుకు వెనుకంజ వేస్తుందని, గత 50.సంవత్సరాలకు, పైగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ బీసీలకు అన్యాయం చేసిందని, బీజేపీ కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఉంటే బీసీ లకు న్యాయం జరుగుతుందని, ఆశించి కేంద్రంలో 3దఫాలుగా బీజేపీ ప్రభుత్వనికి బీసీ లు ఓట్లేసి గెలిపిస్తే ఇదేనా మీరు బీసీల పట్ల చూపే ప్రేమ, ఇకనైనా కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వనికి బీసీ సంఘాలు గా డిమాండ్ చేసేదేమిటంటే, జనగణలో బీసీల కులగణన చేసి, చట్ట సభలో, ఎస్ సి లకు 20శాతం, ఎస్ టి లకు 10శాతం, ఇక బీసీలకు 60. శాతం రిజర్వేషన్లు అమలు చేసి సామాజిక న్యాయం చేయాలని బీవీ సంఘాలుగా మా ప్రధాన డిమాండ్. కేంద్ర ప్రభుత్వం అగ్రకుల పేదలకు 10. శాతం రిజర్వేషన్లు ఏ ప్రాతిపాదికన, అమలు చేస్తున్నారు, మీకు అగ్రకులాలమీద ఉన్న ప్రేమ బీసీల మీద ఎందుకు లేదు అని ఆయన అన్నారు. ఇక నైన బీసీ లకు జనాభా లెక్కల ప్రకారం 60. శాతం రిజర్వేషన్లు చట్ట సభలో అమలు జరిపి, అందులో బీసీ మహిళ ల ఉప కోట ఉండాలనీ సుంకేట పో శెట్టి డిమాండ్ చేశారు, లేని ఎడల కేంద్ర ప్రభుత్వం పై బీసీలు అంత కల్సి ఐక్య ఉద్యమాలు చేస్తామని డిమాండ్ చేశారు, అదె విధంగా డిలిమిటేషన్ విషయం లొ దక్షిణ భారత నికి అన్యాయం జారకుండా, అఖిల పక్షలతో చర్చలు జరపాలని ఆయన అన్నారు.

# ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుంది

**డయల్ 100, బ్లూ కోర్ట్, సిబ్బందికి సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ పై శిక్షణ**

**ప్రమాదాలలో రక్షించిన వారికి కేంద్ర ప్రభుత్వం అవార్డు "రహ వీర్" తో గుర్తింపు నగదు రివార్డు**

**ప్రమాదంలో గాయపడిన వారి ని దగ్గరలో ఉన్న హాస్పిటల్ కి చేర్చిన ఒక లక్ష యాభై వేల వరకు నగదు రహిత చికిత్స**

**సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పి : జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్


పాల్గొన్న పోలీస్ అధికారులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ "అరైవ్ అలైవ్" వారోత్సవాలలో భాగంగా ఆదిలాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఈరోజు స్థానిక పోలీస్ ఏఆర్ హెడ్ క్వార్టర్స్ నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ గారి అధ్యక్షతన రిమ్స్ ఆసుపత్రి నిష్ణాతులైన అనస్తేషియా వైద్యులచే డయల్ 100, బ్లూ కోర్ట్, స్పెషల్ పార్టీ, ఏ ఆర్ సిబ్బందికి సిపిఆర్ (CPR) మరియు ఫస్ట్ ఎయిడ్ పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రమాద సందర్భంలో ప్రాణాలు కాపాడడంలో సిపిఆర్ కీలక భూమిక పోషిస్తుందని, గోల్డెన్ అవర్లోపు బాధితుడికి తక్షణ వైద్య సహాయం అందిస్తే ప్రాణాలను రక్షించే అవకాశాలు గణనీయంగా పెరుగుతాయని తెలిపారు. సిపిఆర్ చేయడానికి ముందు బాధితుడు స్పృహలో ఉన్నాడో లేదో నిర్ధారించుకోవాలని, గుండె స్పందన ఆగిపోయిన సందర్భంలో మాత్రమే సిపిఆర్ నిర్వహించాలని సూచించారు. రోడ్డుపై జరిగిన ప్రమాదాలను గమనించిన వెంటనే స్పందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల్లో గాయపడిన వారిని ఆసుపత్రికి చేర్చిన వారికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న "రహ-వీర్" పథకం ద్వారా నగదు బహుమతి లభిస్తుందని, అలాగే ప్రమాద బాధితులకు సమీప ఆసుపత్రిలో rs1.5 లక్షల వరకు క్యాష్‌లెస్ చికిత్స అందుబాటులో ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి చేయడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని సిపిఆర్ మరియు ఫస్ట్ ఎయిడ్ శిక్షణలో పాల్గొనడం జరిగింది. అధికారులు, సిబ్బందికి ప్రతి ఒక్కరికి శిక్షణను అందించి ప్రాణాపాయ సమయంలో రక్షించేలా సంసిద్ధం కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పరిపాలన పి మౌనిక, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సిఐలు, ఆర్ ఐ లు, రిజర్వ్ సిబ్బంది రిమ్స్ వైద్యులు అనస్థీషియా డా శ్యామ్ సుందర్, డా గంగాధర్, డా వివేక్, 108 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ బూత్ స్థాయి ఏజెంట్ల నియామకం


బూతు స్థాయి ఏజెంట్ల నియామక పత్రాలు అందజేస్తున్న నిర్మల్ నియోజకవర్గ ఇన్చార్జి రామ్ కిషన్ రెడ్డి

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 17 అమృత్ తెలంగాణ దిలావర్పూర్ మండలం గుండంపల్లి గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ నాయకుల బూత్ స్థాయి ఏజెంట్ల నియామకము కొరకు సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ ఇన్చార్జి రాంకిషన్ రెడ్డి, మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి అయ్యేలా కృషి చేయాలని తెలిపారు. బూత్ స్థాయిలో పార్టీ బలపడేలా పక్కా ప్రణాళికలు వేసుకోవాలని సూచించారు. ఇందులో నాయకులు చిన్నారెడ్డి, అశోక్ రాథోడ్, సుధన్,మహేష్ రెడ్డి, కృష్ణా రెడ్డి జాన్ సత్యం తదితరులు ఉన్నారు.

# శంషాబాద్ ఎయిర్‌పోర్టులో భారీగా డ్రగ్స్ పట్టివేత

అమృత్ తెలంగాణ : హైదరాబాద్ శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం కేంద్రంగా జరుగుతున్న డ్రగ్స్ రవాణాకు కస్టమ్స్ అధికారులు చెక్ పెట్టారు. థాయ్‌లాండ్ రాజధాని బ్యాంకాక్ నుంచి వచ్చిన ఓ మహిళా ప్రయాణికురాలి నుంచి సుమారు 3 కిలోల హైడ్రోపోనిక్ గంజాయిని ఈరోజు ఉదయం స్వాధీనం చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఇవాళ ఉదయం థాయ్ ఎయిర్‌వేస్ విమానంలో బ్యాంకాక్ నుంచి హైదరాబాద్ వచ్చిన మహిళ ప్రవర్తన అనుమానాస్పదంగా ఉండటంతో కస్టమ్స్ అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు

# హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ ఎదుట విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన

ఏప్రిల్ 17 అమృత్ తెలంగాణ : రామంతపూర్‌లోని హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ (హెచ్‌పిఎస్) ప్రధాన ద్వారం వద్ద వందలాది మంది విద్యార్థుల తల్లిదండ్రులు భారీ నిరసన చేపట్టారు. 141% ఫీజు పెంపును నిరసిస్తూ రోడ్డుపై బైటాయించారు. ఏడాది పాటు చర్చల పేరుతో కాలాయాపన చేశారని, కానీ ఎలాంటి పురోగతి లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

# భక్తులకు సౌకర్యంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలి : జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 17, 2026: గోదావరి పుష్కరాలు–2027 లో భాగంగా భక్తులకు సౌకర్యవంతంగా పుష్కర ఘాట్లు ఏర్పాటు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో గల పుష్కర్ ఘాట్ వద్ద భక్తులకు సౌకర్యవంతమైన వసతులు కల్పించే దిశగా చేపడుతున్న పనులను తహసీల్దార్ మల్లికార్జున్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి మోహన్, చెన్నూర్ మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, మున్సిపల్ చైర్‌పర్సన్ పెద్దింటి పద్మ, వైస్ చైర్‌పర్సన్ నాయకపు వినయ్ కుమార్, కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పుష్కర్ ఘాట్‌కు వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా పార్కింగ్ సౌకర్యాలు విస్తరించాలని, వాహనాల రాకపోకలు సులభంగా జరిగేలా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని తెలిపారు. ఘాట్ పరిసర ప్రాంతాలలో శుభ్రత, తాగునీరు, లైటింగ్, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని, దేవాలయ ప్రాంతాల్లో శుభ్రత, ఆలయ అభివృద్ధి, భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సాధించాలని తెలిపారు.

అనంతరం అక్కేపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పథకం పనులను పరిశీలించారు. నర్సరీ, ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రం, ఇందిరమ్మ ఇండ్లు, ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, గోశాలలను పరిశీలించి సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. గ్రామాభివృద్ధి పనులు నాణ్యతతో, సమయానికి పూర్తయ్యేలా పర్యవేక్షించాలని, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలో పిల్లలకు సరైన వసతులు కల్పించడంతో పాటు పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ.సి., సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



## వరి ధాన్యం కొనుగోలు పై జిల్లా అధికారులతో కలెక్టర్ అభిలాష అభినవ్ సమీక్ష సమావేశం

నిర్మల్ జిల్లా ఏప్రిల్ 17 అమృత్ తెలంగాణ నిర్మల్ లో వరి ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిర్దేశిత గడువుల్లోనే కొనుగోలు ప్రక్రియను ప్రారంభించి, సమయానికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద రైతులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సమగ్ర చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుత అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఇబ్బందులు కలుగకుండా కేంద్రాల వద్ద టెంట్లు, త్రాగునీరు, విశ్రాంతి సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. అలాగే, ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అంతరాయాలు లేకుండా తగినన్ని గన్నీ సంచులు, తూకపు యంత్రాలు, తేమ కొలిచే పరికరాలు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రభుత్వం అందించిన చెక్‌లిస్ట్ ప్రకారం అన్ని సామాగ్రి సమగ్రంగా ఉందో లేదో పరిశీలించి, పరికరాలు సక్రమంగా పనిచేసేలా ముందస్తు తనిఖీలు చేయాలని సూచించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నిబంధనలకు అనుగుణంగా రిజిస్టర్లను పకడ్బందీగా నిర్వహించాలని, ధాన్యం స్వీకరణలో పారదర్శకత పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డీఆర్‌డీఓ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారి అంజిప్రసాద్, పౌర సరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, మార్క్‌ఫెడ్ ప్రతినిధులు మహేష్, మిలర్స్ అసోసియేషన్ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డిఏ, పీఆర్సీ విడుదల చేయాలి.పెండింగ్ డిఏ, పీఆర్సీ విడుదల చేయాలి

## టీ.జి.ఇ.జే.ఏ.సి ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో బ్లాక్ బ్యాడ్జ్ ధరించి నిరసన కార్యక్రమం



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్ 17: పెండింగ్‌లో ఉన్న డిఏ మరియు పీఆర్సీ,అమలు చేయాలని డిమాండ్ చేస్తూ టీ.ఇ.జే.ఏ.సి ఆధ్వర్యంలో మెట్‌పల్లిలో ప్రభుత్వ ఉద్యోగులు మధ్యాహ్న భోజన విరామ సమయంలో బ్లాక్ బ్యాడ్జ్ ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మెట్‌పల్లి ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించి, పెండింగ్‌లో ఉన్న డిఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీ అమలు పై ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమానికి నాయకత్వం వహించిన డా. ఎల్లాల అంజిత్ రెడ్డి (టి.జి.ఓ ఆర్గనైజింగ్ సెక్రటరీ, జగిత్యాల జిల్లా) మాట్లాడుతూ, పెరుగుతున్న ధరల నేపథ్యంలో ఉద్యోగులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని, లేనిపక్షంలో మరింత ఉధృతంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

– పెండింగ్ డిఏలను తక్షణమే విడుదల చేయాలి

– పీఆర్సీ అమలు పై స్పష్టమైన ప్రకటన చేయాలి

– ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి

ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి పరిధిలోని పలువురు ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొని తమ ఐక్యతను చాటుకున్నారు.

# దరఖాస్తులు పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 17, 2026: మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భూమి అభివృద్ధిలో భాగంగా వెంచర్ల ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హాజీపూర్ మండలం వేంపల్లి, మంచిర్యాల పట్టణంలోని రాజీవ్ నగర్ ప్రాంతాలలో వెంచర్ ఏర్పాటు కొరకు అందిన దరఖాస్తులకు సంబంధించి భూమిని హాజీపూర్ మండల తహసిల్దార్ పుష్పలత, పట్టణ ప్రణాళిక అధికారి సంపత్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నగర అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. వెంచర్ల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రికార్డులను సరిచూసి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం TGEJAC ఆధ్వర్యంలో శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్ వద్ద భోజన విరామ సమయంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఈ కార్యక్రమంలో TUTF జిల్లా ప్రధాన కార్యదర్శి జలంధర్ రెడ్డి పాల్గొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల నుండి వచ్చిన TUTF అధ్యక్షులు, కార్యదర్శులు, ప్రాథమిక సభ్యులు మరియు వివిధ సంఘాల బాధ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు డిమాండ్ చేశారు. ముఖ్యంగా జూన్ 2 లోపు రెండవ పి ఆర్ సి అమలు చేయాలని, పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని, ఉద్యోగులు--ఉపాధ్యాయులు--పెన్షనర్లకు హెల్త్ కార్డులను వెంటనే జారీ చేయాలని సిపిఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరించాలని కోరారు. అనంతరం పై డిమాండ్లతో ఆదిలాబాద్ ఆర్డిఓ కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో జిల్లాలోని వలు మండలాల నుండి వచ్చిన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# వేసవి దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలి : జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ ఏప్రిల్ 17, 2026: వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి అవుట్ పేషంట్ రిజిస్టర్, మందుల నిల్వలు, ఆసుపత్రిలోని వార్డులు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వేసవి అయినందున వడదెబ్బ తగలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు వివరించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, వేసవి దృష్ట్యా వడదెబ్బ విషయమై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రిలో కొనసాగుతున్నహూహూపోస్టుమార్టం పనులను పరిశీలించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి భోజనశాల, అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థుల సంఖ్యను పరిశీలించి మరింత పెంపొందించే విధంగా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. వంటశాలను సందర్శించి విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం, శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మొక్కజొన్న సబ్ సెంటర్లఏర్పాటుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్.. అవసరమైన చోట్ల సబ్ సెంటర్లు ప్రారంభిస్తాం..

## మార్క్ ఫెడ్ ఎం. డి ని కలిసిన ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ అనిల్ యాదవ్



మార్క్ఫేడ్ ఎండి ని కలిసిన ఎమ్మెల్యేలు

నిర్మల్ జిల్లా ముధోల్ బోథ్ ఏప్రిల్ 17 అమృత్ తెలంగాణ ముధోల్ నియోజకవర్గం లో మొక్కజొన్న రైతుల పంటను ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేస్తామని, ఈపాటికి అన్ని మండలాల్లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరిగిందని ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్‌లి అన్నారు. శుక్రవారం ఆయన హైదరాబాద్ లో మార్క్ఫెడ్ డిఎం శ్రీనివాస్ రెడ్డిని కలిసిన సందర్భంగా మాట్లాడారు. ముధోల్ నియోజకవర్గం లో ఎక్కువ మొత్తంలో మొక్కజొన్న పంట ఉందని, భారీ వర్షాలతో రైతుల నష్టపోయారని ప్రభుత్వం ద్వారా కొనుగోలు చేపడితే కొంతైనా మేలు జరుగుతుందని ఆయన డిఎంకు తెలియజేశారు. బహిరంగ మార్కెట్లో ధర తక్కువగా ఉన్నందున ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో పంట అమ్మితే క్వింటాలుకు 700 రూపాయల వరకు అధిక ధర వస్తుందని, వెంట వెంటనే కొనుగోలు చేపట్టి, పంట అమ్మినా డబ్బులను రైతుల ఖాతాల్లో సత్వరం వేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి మండలంలో ప్రధాన కొనుగోలు కేంద్రాలతో పాటు సబ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే పంట అమ్ముకోవడానికి ఇబ్బందులు ఉండవని, ఎక్కడ ఎక్కడ సబ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలో ఆయన రాతపూర్వకంగా ఎండికి వివరించారు. నియోజకవర్గంలో 30కి పైగా సబ్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఇబ్బందులు కలగకుండా అమ్మకానికి పంట తెచ్చిన వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు చేపడతామన్నారు. మొక్కజొన్న రైతులు ఆందోళన పడకుండా తమ పంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకోవాలని ఎమ్మెల్యే సూచించారు.

# అమావాస్య సందర్భంగా అన్నదానం..సేవతో మానవత్వాన్ని చాటిన అమ్మా చారిటబుల్ ట్రస్ట్





మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఏప్రిల్17: పేదలు, నిరాశ్రయులకు ఆహారం పంపిణీ -- "సేవే పరమో ధర్మం" సందేశంతో కార్యక్రమం జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద అమావాస్య సందర్భంగా అమ్మా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పేదలు, నిరాశ్రయులు, భక్తులకు ఆహారం పంపిణీ చేస్తూ ట్రస్ట్ సభ్యులు మానవత్వాన్ని చాటుకున్నారు. సేవే పరమో ధర్మం అనే సందేశంతో ఈ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో చేపట్టారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షులు పుల్ల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, సమాజంలోని అవసరమైన వారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉదయ్ కుమార్, తోట అజయ్, పవన్, తరి రాజశేఖర్, హరీష్, బోడ దివాకర్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చక్ పెల్లి ఉపసర్పంచ్ తీరుపై సర్పంచ్, వార్డు సభ్యుల ఆగ్రహం..అంతు పట్టని ఉపసర్పంచ్ వ్యవహారా శైలి..విసిగిపోయి అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు కు ఎంపీడీఓ కు వినతిపత్రం అందజేసిన వార్డు మెంబర్లు..




అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం
డిపిఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేసిన దృశ్యం



నర్సాపూర్ జి ఎంపీడీవో కార్యాలయంలోఎంపీఓ కు వినతి పత్రం అందజేసిన దృశ్యం



అధికారులకు అందజేసిన వినతిపత్రం దృశ్యం



నర్సాపూర్ (జి), ఏప్రిల్ 17. అమృత్ తెలంగాణ నర్సాపూర్, జి మండలంలోని చక్‌పెల్లి గ్రామ పంచాయతీలో ఉప సర్పంచ్ అనుసరిస్తున్న మొండి వైఖరి వల్ల గ్రామ అభివృద్ధి కుంటుపడుతోందని ఆరోపిస్తూ సర్పంచ్ మ్యాదరి సుధాకర్ మరియు వార్డు సభ్యులు బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరియు వార్డు సభ్యులు మాట్లాడుతూ.. ఉప సర్పంచ్ గ్రామ అభివృద్ధి పనుల్లో అనుచితంగా జోక్యం చేసుకుంటూ, వార్డు సభ్యులు పనులు చేయకుండా అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పాత పాఠశాల భవన కూల్చివేతకు సంబంధించి అనుమతులు ఇవ్వలేదనే అక్కసుతోనే, ప్రస్తుతం కావాలని గ్రామ పంచాయతీ పనులను అడ్డుకుంటున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ సమావేశాలు సజావుగా జరగనివ్వకుండా ప్రతి విషయంలోనూ అడ్డంకులు సృష్టిస్తూ కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఉప సర్పంచ్ వ్యవహారశైలిపై తక్షణమే విచారణ జరిపించాలని, గ్రామ అభివృద్ధికి ఆటంకంగా మారిన ఆయనకున్న 'చెక్ పవర్' ను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు మాజీద్, జంగిపెల్లి రమ్య, సిరమాన్ వనిత తదితరులు పాల్గొన్నారు. వినతిపత్రం నకళ్లను ఉన్నతాధికారులకు కూడా పంపినట్లు వారు వెల్లడించారు.

# ఐదుగురు గురికి డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒక రోజు జైలు శిక్ష

## 9 మందికి జరిమానా మరియు బోథ్ కోర్టు నందు ఒకరోజు సోషల్ సర్వీస్
## 16 మందికి జరిమానా : శిక్ష విధించిన జేఎఫ్సీఎం న్యాయమూర్తి కే సందీప్ కుమార్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఇచ్చోడ ఇన్స్పెక్టర్ బండారి రాజు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల ప్రాణ నష్టం సంభవిస్తుందని, డ్రంక్ అండ్ డ్రైవ్ చేయవద్దని ఇచ్చోడ ఎస్ హెచ్ ఓ బండారి రాజు తెలిపారు. ఈరోజు బోథ్ జె ఎఫ్ సి ఎం న్యాయమూర్తి కే సందీప్ కుమార్ ఐదుగురు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారికి ఒకరోజు జైలు శిక్ష విధిస్తూ తీర్పును వెల్లడించారు.

వారి పేర్లు
1. సంతోష్
2. శ్రీకాంత్
3. అనిల్
4. రమేష్
5. రాములు

ప్రమాదాలకు కారణమవుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 9 మందికి జరిమానాలతో పాటుగా బోథ్ కోర్ట్ నందు ఒకరోజు సోషల్ సర్వీస్ చేయాలని తీర్పునిచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసిన 16 మందికి జరిమానా విధించారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ: ఏప్రిల్ 17 మెట్పల్లి లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులువేల్పుల శ్రీనివాసరావు అధ్యక్షతన ఇబ్రహీంపట్నం మండలం వర్షాకొండ గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం జరిగింది. కరీంనగర్ రేకుర్తి హాస్పిటల్ కంటిడాక్టర్ ప్రభాకర్ గారు కంటి పరీక్షలు చేశారు . అధ్యక్షులు వేల్పుల శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షా కొండ గ్రామంలో ఐ క్యాంపు తో 12. వ ఐ క్యాంపు నిర్వహించడం జరిగింది . మెట్పల్లి పట్టణము ఇబ్రహీంపట్నం మల్లాపూర్ మెట్పల్లి మండల గ్రామాలలో కలిపి లయన్స్ క్లబ్ సభ్యుల అందరి సహకారంతో హై క్యాంపు నిర్వహించడం జరిగిందని పట్టణ లో మండల గ్రామాలలో లయన్స్ సేవలు ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం క్యాన్సర్ నిర్ధారణ సేవా కార్యక్రమం గుండె సంబంధించిన పరీక్ష ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని ఇటువంటి సేవా కార్యక్రమం లయన్స్ క్లబ్ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు అధ్యక్షులువేల్పుల శ్రీనివాస్ రావు సెక్రటరీసురకంటి జై పాల్ రెడ్డి ట్రెజర్ వేములవాడ చంద్రశేఖర్ చంద్ర శేఖర్ జెడ్ సి పోలీస్ శ్రీనివాస్ .సర్పంచ్ పొన్నగంటి వెంకటి మల్లాపూర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు తిరుపతి స్వామి లయన్స్ క్లబ్ సభ్యులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# హిట్ బ్యూటీ నడుము నాభి అందాలతో మతి పోగొడుతోంది బాబోయ్



ఇచట వాహనాలు నిలుపరాదు సినిమాతో హీరోయిన్ గా పరిచయం అయిన అందాల ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి 2022 లో హిట్ 2 తో మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. ప్రస్తుతం తమిళ సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు ముందు ముందు తెలుగు లో మరిన్ని సినిమాలు చేసే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ అందాల ముద్దుగుమ్మ 2018 సంవత్సరంలో ఫెమినా మిస్ ఇండియా గా ఎంపిక అయిన విషయం తెల్సిందే. అందాల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారు ఎక్కువ శాతం హీరోయిన్స్ గా రాణించలేకపోయారు. కొద్ది మంది మాత్రమే బాలీవుడ్ లో సెటిల్ అయ్యారు. ఇప్పుడు వారిలో మీనాక్షి చౌదరి కూడా నిలిచింది. మీనాక్షి చౌదరి సినిమాల్లో అందాల విందు చేసినా చేయకున్నా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాల విందు చేస్తూ ఉంటుంది. క్లీ వేజ్ షో మొదలుకుని థైస్ ఎక్స్ పోజ్ చేస్తూ నడుము నాభి అందాలను చూపించే వరకు అన్ని విషయాల్లో కూడా ఆమె ముందు ఉంటుంది అంటూ గత ఫొటోలు చూస్తే అర్థం అవుతుంది. తాజాగా మరోసారి మీనాక్షి ఈ ఫొటోలో నడుము నాభి అందాన్ని చూపిస్తూ కుర్రకారును రెచ్చగొడుతోంది. ఇక ఈ అమ్మడి యొక్క క్లీ వేజ్ షో కు మతిపోయినంత పని అవుతుంది అంటూ కామెంట్స్ వస్తున్నాయి. ఈ స్థాయిలో అందాల విందు చేస్తే బాలీవుడ్ లో భవిష్యత్తులో చక్రం తిప్పడం ఖాయం అంటూ మీనాక్షి చౌదరి గురించి నెటిజన్స్ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# తమన్నాని ఇంకా వదలట్లేదు..!



బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్న రైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. రెండు దశాబ్దాల తర్వాత కూడా తన ఫాం కొనసాగిస్తూ హంగామా చేస్తుంది మిల్కీ బ్యూటీ తమన్నా. అమ్మడు ఇప్పటికి కూడా వరుస సినిమాలు చేస్తూ ఫ్యాన్స్ ని అలరిస్తుంది. త్వరలో ఓదెల 2 తో తెలుగు ప్రేక్షకుల ముందుకు రాబోతున్న తమన్నా అటు బాలీవుడ్ లో కూడా అవకాశాలు అందుకుంటుంది. లేటెస్ట్ గా అమ్మడు బీ టౌన్ క్రేజీ సీక్వల్ లో స్పెషల్ సాంగ్ ఆఫర్ అందుకుందని టాక్. బాలీవుడ్ యాక్షన్ హీరో అజయ్ దేవగన్ చేస్తున్నరైడ్ 2 సినిమాలో తమన్నా స్పెషల్ సాంగ్ చేసిందట. డబ్బు తీసుకుని డేట్స్ ఇవ్వలేదంటూ హీరోపై నిర్మాణ సంస్థ ఫైర్ సౌత్ లో కూడా తమన్నా చాలా స్పెషల్ సాంగ్స్ చేసింది. స్టార్ హీరోయిన్ గా ఉంటూ ఐటం సాంగ్స్ చేసిన హీరోయిన్స్ లో తమన్నా ఎక్కువ క్రేజ్ తెచ్చుకుంది. అదే విధంగా ఇప్పటికీ బాలీవుడ్ లో తమన్నా స్పెషల్ సాంగ్స్ చేస్తుంది. అజయ్ దేవగన్ రైడ్ 2లో తమన్నా సాంగ్ స్పెషల్ ఎట్రాక్షన్ కాబోతుందని తెలుస్తుంది. ఐతే సినిమాలో ఈ సాంగ్ ను విజయ్ గంగూలి కంపోజ్ చేసినట్టు తెలుస్తుంది. తమన్నా చివరగా బాలీవుడ్ లో స్త్రీ 2 లో స్పెషల్ సాంగ్ చేసింది. రైడ్ 2 లో మరోసారి అమ్మడు తన సాంగ్ తో సర్ ప్రైజ్ చేయనుంది. రైడ్ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ సినిమా సీక్వె తో మరో క్రేజీ అటెంప్ట్ చేస్తున్నారు మేకర్స్. ఈ సినిమాను రాజ్ కుమార్ గుప్తా డైరెక్ట్ చేశారు. సినిమా మే 1న రిలీజ్ ప్లాన్ చేశారు. రైడ్ సినిమాను తెలుగులో రవితేజ మిస్టర్ బచ్చన్ గా రీమేక్ చేశాడు. కానీ ఆ సినిమా తెలుగు ఆడియన్స్ ని మెప్పించలేకపోయింది. ఐతే రైడ్ 2 సినిమాను తెలుగులో రీమేక్ చేసే ఛాన్స్ లు ఉన్నాయా అంటే కష్టమే అన్నట్టు పరిస్థితులు కనబడుతున్నాయి. ఐతే రిలీజ్ తర్వాత నిజంగానే పాయింట్ బాగుంటే సినిమా చేసే ఛాన్స్ లు ఉండొచ్చు. ఇక కెరీర్ పరంగా తమన్నా మాత్రం వచ్చిన ఏ చిన్న ఛాన్స్ ని వదలట్లేదు. ఐతే కెరీర్ ఇలా ఉంటే అమ్మడు పర్సనల్ లైఫ్ లో రియల్ జోడీని ఫిక్స్ చేసుకుందని వార్తలు రాగా.. మళ్లీ వారి మధ్య దూరం పెరిగిందని టాక్. ఏది ఏమైనా 20 ఏళ్లుగా నటిగా తనను తాను ప్రూవ్ చేసుకుంటూ సక్సెస్ ఫుల్ కెరీర్ సాగిస్తుంది తమన్నా.

# సెల్ఫీ క్వీన్ ఊర్వశి భంగిమ కిల్లింగ్



ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. నిరంతరం ఏదో ఒక ప్రత్యేక విషయంతో ఊర్వశి వార్తల్లో నిలుస్తోంది. ఇంతకుముందు వివాదాస్పద వ్యాఖ్యలతో లేదా ఐటమ్ నంబర్లతో వెబ్ లో చర్చగా మారింది. ఇటీవల వరుస ఫోటోషూట్లతో చర్చల్లోకొస్తోంది. తాజాగా ఊర్వశి రౌతేలా తన బిజీ షెడ్యూల్ నుండి కొంత సమయం తీసుకుని పేదలకు ఆహారం అందించే ఏర్పాటు చేయాలని నిర్ణయించుకుంది. ఆకలితో ఉన్నవారికి జిలేబీ వడ్డిస్తున్న వీడియోను తన ఇన్‌స్టాగ్రామ్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసింది. ఊర్వశి భారీ సంఖ్యలో ప్రజలకు స్వీట్లు పంపిణీ చేసింది. ఇప్పుడు పసుపు రంగు బాడీ హగింగ్ డ్రెస్ ని తొడుక్కుని సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించింది. ఊర్వశి నాభి అందాలను ఆవిష్కరించిన తీరు ఆకట్టుకోగా పలుచోట్ల ముత్యాలతో అలంకరణ మతులు చెడగొట్టింది. కెరీర్ మ్యాటర్ కి వస్తే.. డాకు మహారాజ్ విజయంతో ఊర్వశి ప్రస్తుతం మోస్ట్ అవైటెడ్ సీక్వెల్ వెల్కమ్ 3 తో బిజీగా ఉంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అక్షయ్ కుమార్, రవీనా టాండన్, దిశా పటాని, సునీల్ శెట్టి, లారా దత్తా, బాబీ డియోల్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, పరేష్ రావల్, అర్షద్ వార్సీ, రాజ్‌పాల్ యాదవ్, జానీ లివర్, శ్రేయాస్ తల్పాడే, తుషార్ కపూర్ తదితరులు నటిస్తున్నారు. ఈ సిరీస్ లో మొదటి చిత్రం దీని తర్వాత 2015లో వెల్కమ్ బ్యాక్ వచ్చింది. దీనితో పాటు ఊర్వశి వివేక్ చౌహాన్ నటించనుంది.





# దేవకన్యలా.. మిత్రవిందగా.. బేబీ లుక్కు అదిరింది..



! అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. షార్ట్ ఫిలిమ్స్ తో కెరీర్ మొదలు పెట్టి ఆ తర్వాత సినిమాల్లో సైడ్ రోల్స్ చేస్తూ బేబీతో హీరోయిన్ గా సూపర్ హిట్ అందుకున్న భామ వైష్ణవి చైతన్య. అమ్మడు హీరోయిన్ గా నటించిన ఫస్ట్ సినిమానే సూపర్ హిట్ అందుకుంది. ఐతే సెకండ్ మూవీగా చేసిన లవ్ మీ సినిమా మాత్రం ఫెయిల్ అయ్యింది. అయినా సరే అమ్మడు ఏమాత్రం జోష్ తగ్గకుండా సినిమాలు చేస్తుంది. ప్రస్తుతం సిద్ధు జొన్నలగడ్డ తో జాక్ సినిమా చేస్తుంది వైష్ణవి చైతన్య. ఆ సినిమాలో సిద్ధు తో మంచి రొమాంటిక్ ఎంటర్టైనర్ గా సినిమా చేస్తున్నట్టుగా ఉంది. బొమ్మరిల్లు భాస్కర్ డైరెక్షన్ లో వస్తున్న సినిమా కాబట్టి వైష్ణవి చైతన్య లక్కీగా ఫీల్ అవుతుంది. ఇక సినిమాలతో పాటు సోషల్ మీడియాలో తన ఫోటో షూట్స్ తో అలరిస్తుంది వైష్ణవి చైతన్య. రకరకాల ఫోటో షూట్స్ తో ఫ్యాన్స్ ని మెప్పిస్తుంది. లేటెస్ట్ గా అమ్మడు దేవకన్యగా మారి ఫోటో షూట్ చేసింది. పండగ వైబ్ ని మరింత పెంచేలా వైష్ణవి లుక్ ఉంది. ముఖ్యంగా ఒక మహారాణి లుక్ తో కనిపిస్తుంది వైష్ణవి చైతన్య. ఈ ఫోటోలు చూసిన చాలామంది మగధీరలో మిత్రవిందకు ఏమాత్రం తీసిపోదనేలా ఉందని కామెంట్స్ చేస్తున్నారు. నిజమే అమ్మడి ఫోటో షూట్ ప్లానింగ్స్ ఎవరు ఇస్తున్నారో కానీ యువరాణి గెటప్ లో వైష్ణవి నిజంగానే దేవకన్యలానే కనిపిస్తుంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com